01ATP18_01ATP18.qxd 18-09-2025 PM 10:45 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 19 సెప్టెంబర్ 2025 పేజీలు : 04

జీఎస్టీ చారిత్రాత్మక సంస్కరణలు ప్రజలకు, ఆర్థికాభివృద్ధికి లాభదాయకం

-రాష్ట్ర ఆదాయానికి నష్టం కలుగుతున్నా సామాన్యుల ప్రయోజనమే ముఖ్యం

-సంస్కరణలకు మద్దతునిచ్చిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది

-శాసన సభలో రాష్ట్ర ఆర్థికశాఖా మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

జీఎస్టీ చారిత్రాత్మక సంస్కరణలు ప్రజలకు, ఆర్థికాభివృద్ధికి లాభదాయకమని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. గురువారం ఆయన రా ష్ట్ర శాసన సభలో ఈ మేరకు ప్రకటన చేశారు. మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ దేశంలోని ప్రతి పౌరునికి ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ లబ్ది కలిగించే ఒక చారిత్రాత్మకమైన నిర్ణయానికి రాష్ట్ర ముఖ్యమ ంత్రి నారా చంద్రబాబునాయుడు సూచనల మేరకు రాష్ట్రం ఒక నిర్మాణాత్మకమైన సహకారం అందించిందన్నారు. దేశంలో జరిగిన అతిపెద్ద సంస్కరణల్లో ఒక దానికి రాష్ట్ర ప్రతినిధిగా తాను బాధ్యత వహించడం తనకు గర్వకారణమన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2025 ఆగస్టు 15న 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటపై చేసిన జీఎస్టీ 2 సంస్కరణల ప్రకటన చారిత్రాత్మకమని ఇది దేశ ప్రగతికి బాటలు వేస్తుందన్నారు. ఈ సంస్కరణలను ముందుండి నడిపిస్తున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర మ్లా సీతారామన్ కృషి ప్రత్యేకంగా అభినందనీయమన్నారు.

అసెంబ్లీలో మాట్లాడుతున్న రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

జీఎస్టీ మండలి 56వ సమావేశాల్లో వీటిని ఆమోదించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ఆదాయానికి నష్టం కలుగుతున్నా సామాన్యుల ప్రయోజనాల కోసం చారిత్రాత్మక సంస్కరణలకు మద్దతు తెలిపారన్నారు. జీఎస్టీ పన్నుల విధానాన్ని సులభతరం చేయడం ద్వారా సాధారణ ప్రజలకు ప్రత్యక్ష లాభాన్ని చేకూర్చి వ్యాపారులపై పన్నుల భారాన్ని తగ్గించి పన్నుల వ్యవస్థలో పారదర్శకతను పెంచుతుందన్నారు. చారిత్రాత్మక సంస్కరణలు పన్నుల విధానాన్ని సులభతరంచేసి వ్యాపార పరిశ్రమల అభివృద్ధికి సహకరిస్తుందన్నారు. ప్రజల్లో పొదుపును పెంచి కొనగోలు శక్తి పెరగడానికి కొత్త పెట్టుబడులను ఆకర్షించి దేశాన్ని స్థిరమైన వృద్ధి మార్గంలో నిలిపేలా దోహద పడుతుందన్నారు. జీఎస్టీ రేట్లు సరళీకరణ ద్వారా ప్రజలు అధికంగా వినియోగించే వస్తు సేవలకు డిమాండ్ పెరిగి ఉత్పత్తిని విస్తరించి కొత్త పెట్టుబడులను ప్రోత్సహించి తద్వారా ఆర్థిక వృద్ధికి దారి తీస్తుందన్నారు. ఇది నిజంగా ప్రజలకు, ఆర్థిక వృద్ధికి లాభదాయకమైన సంస్కరణ అని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సభలో అన్నారు.

ఆర్డిటి అనంత పేదలకు వరప్రసాదిని

- పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా పేదల అభ్యున్నతికి ఆర్డిటి సేవలు
- ఆర్డిటి సంస్థకు తక్షణం కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సిఆర్‌ఏ మంజూరయ్యేలా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవ చూపాలని అసెంబ్లీలో కోరిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

అనంతపురం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త బ్యూరో

ఉమ్మడి అనంతపురం జిల్లాలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి) ఒక గొప్ప వరప్రసాదం, పేదల పాలిట కల్పవృక్షం ఈ సంస్థ. ఈ ఆర్‌డిటి సంస్థ పార్టీలకు, మతాలకు, కులాలకు అతీతంగా పేదల సంక్షేమాభివృద్ధికి కోసం పనిచేస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో పేద మహిళా అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తోంది. ఈ సంస్థ ద్వారా విద్యారంగంలో పేద విద్యార్థుల ఉన్నత విద్యకు, క్రీడారంగంలో గ్రామీణ ప్రాంతాల్లోనీ నిరుపేద కుటుంబాల్లోని యువ క్రీడాకారులకు, వైద్య రంగంలో నిరుపేదలకు మరీ ముఖ్యంగా మహిళాభివృద్ధి కోసం ఎన్నో సేవలు అందిస్తోంది. ఈ సంస్థ ద్వారా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని 3891 గ్రామాల్లో సుమారు 4.50 లక్షల కుటుంబాలకు వివిధ సేవలు అందిస్తోంది. ప్రభుత్వంతో పాటు ఈ సంస్థ మినీ ప్రభుత్వం లాగా ప్రజలకు చేసిన సేవలు లక్షలాదిమంది ప్రజల అభిమానాన్ని ఈ సంస్థ చూరగొందనీ చెప్పవచ్చు. ఎస్సీ, ఎస్టీ కాలనీలో పేదలకు ఇళ్ల నిర్మాణం, పేద విద్యార్థుల కోసం పాఠశాలలభవనాల నిర్మాణం పేద విద్యార్థులకు విద్యాభివృద్ధి గ్రామీణ ప్రాంతాల్లో భూగర్భ జలాల పెంపుకు చెరువులు, కుంటలు, చెక్ డ్యాంల నిర్మాణం, రైతులకు పండతోటల పెంపకం, తుంపర సేద్యంతో పాటు బాగా వెనుకబడిన గ్రామాలకు రహదారుల నిర్మాణాన్ని చేపట్టింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో మూడు ప్రధాన హాస్పిటల్స్ ను నిర్మాణం చేపట్టి పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తోంది. ఈ ఆర్ డి టి సంస్థ ద్వారా నిర్మాణం చేపట్టిన హాస్పిటల్‌లో సుమారు 8.50 లక్షల అవుట్ పేషెంట్స్ కు

సుమారు 60 వేల మంది ఇన్ పేషెంట్స్ కు నిత్యం వైద్య సేవలు ఉచితంగా వైద్యం అతి తక్కువ ధరకే మెడిసిన్స్ అందిస్తోంది. సుమారు 15 వేల మందికి సర్జరీ వైద్యం, మరో 15వేల మంది మహిళలకు డెలివరీలు చేపట్టింది. ఈ సంస్థలో సుమారు 3వేల మందికి పైగా ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్నారు. ఆర్డిటి సంస్థ ద్వారా క్రీడారంగంలో యువ క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయి క్రీడా శిక్షణతో రాష్ట్ర, దేశ, అంతర్జాతీయ స్థాయిలో ఈ ప్రాంతానికి చెందిన ఎంతో మంది గ్రామీణ ప్రాంతపు యువ క్రీడాకారులకు శిక్షణ ఇవ్వడం వలన వీరు వివిధ రంగాలలో అత్యంత ప్రతిభను చాటి మన రాష్ట్ర ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తున్నారు. ఇటువంటి గొప్ప ఆర్డిటి సంస్థకు కొన్ని సాంకేతిక కారణాలవల్ల ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యువల్ చేయకుండా కేంద్రప్రభుత్వం ఆంక్షలు విధించింది. అయితే పేదల కోసం నిస్వార్థంగా పనిచేస్తున్న ఆర్డిటి సంస్థకు ఎఫ్‌సిఆర్‌ఏ మంజూరయ్యేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎఫ్‌సిఆర్‌ఏ మంజూరయ్యేలా న్యాయం చేయాలని ప్రత్యేకంగా విన్నవించుకుంటున్నాను. కేంద్ర ప్రభుత్వం నుంచి ఈ అనుమతి వస్తే ఆర్డిటి సంస్థ ద్వారా ఉమ్మడి అనంతపురం జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్ లోని వివిధ జిల్లాల్లో ఉన్న ప్రజలకు మరిన్ని సేవలు అందించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఈ అసెంబ్లీ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని, రాష్ట్ర ప్రభుత్వాన్ని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కోరారు.

ఆ శాఖకు ఆయనే డిక్టేటర్

- ఎంతటి వారైనా డోంట్ కేర్....
- తన మాటే శాసనం - అవినీతిలో ఆకాశమే హద్దు
- స్త్రీ శిశు సంక్షేమ శాఖలో సర్వం "నారాయణుడే"

శ్రీ సత్యసాయి జిల్లా, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి

స్త్రీ శిశు సంక్షేమ శాఖలో ఆయన ఒక చిరుద్యోగి... అయితేన్నే ఆ శాఖలో పెత్తనమంతా ఆయనదే... చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ఎవరైనా తన కనుసైగతో పనిచేయాల్సిందే. ఆశాఖ అటెండర్ అయినా శాఖబాస్ అయిన ఆయనకు సలాం తో గులాం గిరి చేయాల్సిందే. ఎంతటి వారైనా సరే డోంట్ కేర్.. అంటూ ఆయన వ్యవహరించే తీరు ఆయన అహంభావానికి నిదర్శనంగా నిలుస్తోంది. ఆ శాఖ జిల్లా కేంద్ర కార్యాలయంలో పనిచేసే చిన్న స్థాయి ఉద్యోగి అయిన ఆయన చెప్పిందే వేదం... చేసిందే శాసనం. ఆయనకు సలాం చేసే వారందరూ ప్రేమతోనో, భక్తితోనో, గౌరవంతోనో చేస్తున్నారంటే పొరపడినట్లే సుమా! ఇలా చేయడం వెనుక దాగివున్న రహస్యం ఏమిటో తెలుసా.? ఆయనకు ఏమైనా అతీత శక్తులు ఉన్నాయా అన్న సందేహం కలుగక మానదు. మరి ఇందులో దాగివున్న మతలబు ఏమిటో చూద్దాం.. రండి..

శ్రీ సత్యసాయి జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల జాతకాలన్నీ ఆయన తన గుప్పెట్లో ఉంచుకోవడంతో, ఎప్పుడు ఎలాంటి ఆపదను తీసుకు వస్తాడో అన్న భయం ఆ శాఖ ఉద్యోగులకు వెంటాడుతుండడమే ప్రధాన కారణంగా చెప్పవచ్చు. జిల్లాలో ఆ శాఖలో కీలకంగా వ్యవహరించే ఉద్యోగులు సైతం ఈయన చేతిలో కీలుబొమ్మలే. చాలామంది ఈ శాఖలో ఆయన వ్యవహార శైలి భరించలేక, ఎవరికి చెప్పుకోలేక అంతర్గతంగా కుమిలిపోతున్నారంటే ఎలాంటి దుస్థితిని ఎదుర్కొంటున్నారో అర్థం చేసుకోవచ్చు. అక్రమార్జనకై అర్రులు చాస్తూ అవినీతిలో ఆకాశమేహద్దుగా ఆరుపదుల వయసులో సైతం అంతా తానై వ్యవహరిస్తూ ధనార్జనే ధ్యేయంగా అడ్డదారుల్లో కోట్లకు పడగలెత్తి అవినీతికి కేంద్ర బిందువుగా సర్వం నారాయణమయంగా... ఆ శాఖలో చక్రం తిప్పుతున్న తీరు ఎందరినో విస్మయానికి గురిచేస్తున్నది. ఈ అవినీతి అక్రమార్కుడు 2017 లో ఆదాయానికి మించి అక్రమ ఆస్తులు కూడాపెట్టాడనే సమాచారంతో ఎసిబి దాడులు నిర్వహించి ఆయన పై అప్పట్లో శ్యాఖపరమైన చర్యలు తీసుకోవడం జరిగింది. "డబ్బుకు అందరు దాసోహం" అన్న సూక్తి మేరకు, ఏమి గారడి చేశాడో కానీ సత్వరమే విధులలోకి చేరి సజావుగా తన అవినీతి సామ్రాజ్యాన్ని విస్తరింప చేస్తూ వచ్చారన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. అంగన్వాడి సెంటర్లకు ప్రతినెల సరఫరా చేయాల్సిన పౌష్టికాహారాన్ని నాసిరకంగా, తనకు సంబంధించిన బినామీ ఏజెన్సీల ద్వారా సరఫరా చేస్తూ అవినీతి సొమ్ముతో కోట్లకు పడగలెత్తి వందల కోట్ల ఆస్తులను కూడబెట్టగలిగాడు అంటే ఈయన ఏ స్థాయిలో తంతు నిర్వహిస్తున్నాడో ఇట్టే అర్థమవుతుంది. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఈయనకు కల్పతరువుగా మారిందంటే అతిశయోక్తి లేదు. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు అండదండగా ఉన్నంతకాలం నాకు ఎదురేలేదు అని విర్రవీగుతుంటాడు ఈయన. సమయ పాలనతో నిమిత్తం లేకుండా అత్యంత ఖరీదైన కారులో రోజు విధులకు హాజరవుతుంటాడు. తనకు కావాల్సిన సకల సౌకర్యాలను అనుభవిస్తూ న భూతో న భవిష్యత్... అన్న చందంగా ఈ నారాయణుడు వ్యవహరించే తీరు పలువురిని విస్మయానికి గురిచేస్తున్నది. ఈయన అంతులేని అవినీతి అక్రమాలకు చెక్ పెట్టే నాథుడే కరువయ్యారా! అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఈ అవినీతి అక్రమార్కుడి భరతం పట్టేలా ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

1,050 ఎలక్ట్రిక్ బస్సులతో పాటు మరో 1,500 కొత్త బస్సులు

ఉరవకొండ ఆర్టీసీ బస్ స్టేషన్‌లో బస్సులో ఉన్న మహిళా ప్రయాణీకులతో స్త్రీశక్తి పథకంపై ఆరా తీస్తున్న ఆర్టీసీ వైస్ ఛైర్మెన్, ఎండీ సి.హెచ్.ద్వారకా తిరుమల రావు

- ఇతర రాష్ట్రాల్లో తరహాలో విమర్శలకు తావు లేకుండా స్త్రీశక్తి పథకం అమలు
- స్త్రీశక్తి పథకం అమలుతో మహిళా ప్రయాణీకుల సంఖ్య 65 శాతానికి చేరింది
- ఆర్టీసీ బస్ స్టేషన్లలో తాగునీరు, టాయిలెట్ల సౌకర్యాల మెరుగుపై ప్రత్యేక దృష్టి
- ఆర్టీసీ వైస్ ఛైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు
- ఇంటర్ స్టేట్ ఎక్స్‌ప్రెస్‌ల్లో ఉచిత ప్రయాణంపై నిర్ణయం తీసుకునే అవకాశం
- ఉరవకొండ ఆర్టీసీ డిపో, బస్ స్టేషన్ తనిఖీ, మహిళలతో స్త్రీశక్తి పథకంపై ఆరా

ఉరవకొండ, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

రాష్ట్రంలో కొత్తగా మంజూరైన 1,050 ఎలక్ట్రిక్ బస్సులతోపాటు మరో 1,500 కొత్త బస్సులను కొనగోలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్ణయించారని ఆర్టీసీ వైస్ ఛైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు తెలిపారు. గురువారం సాయంత్రం ఆయన ఉరవకొండ ఆర్టీసీ డిపోను, బస్ స్టేషన్, కార్గో పార్సిల్ సర్వీస్ కేంద్రాలను ఆయన సంస్థ కడప జోనల్ ఛైర్మెన్ పూల నాగరాజుతో కలిసి తనిఖీ చేశారు. ఆర్టీసీ బస్ స్టేషన్‌లో బస్సులు ఎక్కి మహిళా ప్రయాణీకులతో స్త్రీశక్తి పథకం అమలు, ఉపయోగాలపై ఆరా తీసి సిబ్బందితో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర ్భంగా ఎండీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఆగస్టు 15న మహిళలకు ప్రధానమైన శ్రావణ శుక్రవారం రోజు స్త్రీశక్తి పథకం అమలులోకి వచ్చిందన్నారు. మిగతా రాష్ట్రాల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ వివిధ విమర్శలకు గురైన దృష్ట్య సమగ్రంగా అధ్యయనం చేసిన తరువాతే రాష్ట్రంలో అమలులోకి తెచ్చి పకడ్బందీగా, విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. స్త్రీశక్తి పథకం అమలులోకి రాకముందు రాష్ట్రంలో మహిళా

మిగతా 2లో...

కూటమిలో కీలకంగా ఉన్నా.. ఆర్డీటీని పరిరక్షించలేరా..

- వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత - మతం బూచి చూపి ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ కొనసాగించకపోవడం దుర్మార్గం

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

కేంద్రంలో, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏని కొనసాగించి ఆర్డిటిని పరిరక్షించలేరా అని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. జిల్లా వైసిపి కార్యాల యంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో ఆర్డిటి స్థానం ప్రత్యేకమైందన్నారు. దేశంలోనే అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాతోపాటు ఇతర జిల్లాల్లో సైతం ఆర్డిటి ఇతోధిక సేఏవలను అందిస్తోందన్నారు. సరైన విద్య, వైద్యం, క్రీడా రంగాలతో పాటు పేదరిక నిర్మూలనకు కృషి చేస్తూ ర్పభుత్వానికి సమాంతరంగా సేవలను కొనసాగిస్తోందన్నారు. అయితే ఆర్డిటికి మతం బూచి చూపి ఎఫ్‌సిఆర్‌ఏ కొన సాగించకుండా, విదేశీ నిధులు రాకుండా అడ్డుపడి దేశం నుంచి వెళ్లిపోయేలా కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని ఆయన ఆరోపించారు. ఆర్డిటికి ఎఫ్‌సి ఆర్‌ఏ కొనసాగించాలని గతంలోనే తాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖ రాయడం జరిగిందన్నారు. అదే విధంగా తమ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎంపి తలారిరంగయ్య నాయకత్వంలో బైక్ ర్యాలీ, పాదయాత్రలు కూడా చేశామన్నారు. పేద ప్రజల జీవితాలతో మమేకమైన ఆర్డిటికి సేవలు కొన సాగించాలంటూ ఇటీవల పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా ప్రజలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. అయినప్పటికీ జిల్లాలోని ప్రజా ప్రతినిధులు కానీ, ముఖ్యమంత్రి కానీ ఆర్డిటిని కొనసాగించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురాలేక పోతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం టిడిపిపైనే ఆధారపడి ఉన్నప్పటికీ చంద్రబాబు నాయుడు సొంత పనులపై పెట్టిన ద్యాస ఆర్డిటికి నిధులు కొనసాగించడంలో ఎంతుకు చేయలేకపపోతున్నారని ఆయన ప్రశ్నించారు. గతంలో నారా లోకేష్ ఆర్డిటి ప్రతినిధులకు సేవలు కొనసాగించేందుకు తోడ్పాటునందిస్తామని హామీ ఇచ్చినా వాటిని నిలుపుకోలేక పోతున్నారన్నారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్ననేపథ్యంలో జిల్లాలోని కూటమి ప్రజా ప్రతి నిధులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై ఒత్తిడి తీసుకొచ్చి ఆర్డిటికి ఎఫ్‌సి ఆర్‌ఏ రెన్యూవల్ అయ్యేలా చొరవ తీసుకోవాలని ఆయన సూచించారు. ఆర్డిటి పరిరక్షణ కోసం ప్రజలు, ప్రజా సంఘాలతో కలిసి వైసిపి ప్రజా ఉద్య మానికి సైతం సిద్ధమవుతోందని ఆయన హెచ్చరించారు. అదే విధంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణకు చంద్రబాబునాయుడు ప్రయత్నిస్తుండటం దుర్మార్గకర మన్నారు. వైసిపి హయాంలో విద్య, వైద్యానికి పెద్ద పీట వేస్తూ 17 మెడికల్ కళాశాలల నిర్మాణానికి శ్రీకారంచుట్టారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వ మెడికల్ కళాశాలలో తన వాళ్లకు దోచి పెట్టడానికి చంద్రబాబు పిపిపి విధానాన్ని తీసుకొస్తున్నారని ఆయన విమర్శించారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఛలో పెనుకొండ కార్యక్రమాన్ని వైసిపి యువజన విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో పలువురు వైసిపి నేతలు పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

పోయి..వస్తానంటే కుదరదు..!

- తాడిపత్రి వదిలి వెళ్లి తిరిగి రావాలంటే అనుమతి కావాల్సిందే..!
- రెండోసారి పెద్దారెడ్డికి ముందస్తు అనుమతి లేదంటూ అడ్డుకున్న పోలీసులు
- అనంతపురం నుంచి తాడిపత్రికి రాకుండా తిమ్మంపల్లికి పంపిన పోలీసులు

పెద్దారెడ్డిని అడ్డుకుంటున్న పోలీసులు

తాడిపత్రి, సెప్టెంబరు 18, ప్రభాతవార్త

తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి పోలీసుల నుంచి గురువారం మరోసారి చుక్కెదురైంది. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలను అనుసరించి పెద్దారెడ్డి తాడిపత్రిలో ప్రవేశించాలంటే ముందస్తుగా తమ అధికారులకు సమాచారం ఇవ్వాల్సి ఉందని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాము భద్రత కల్పించేందుకు వెసలుబాటు ఉంటుందని పోలీసు అధికారులు పేర్కొంటున్నారు. అందులో భాగంగానే అనంతపురం నుంచి తాడిపత్రికి వస్తున్న పెద్దారెడ్డిని నిరోధించాల్సి వస్తోందని సీఐలు శివగంగాధర్‌రెడ్డి, రామసుబ్బయ్యలు తెలిపారు. బుధవారం రాత్రి తాడిపత్రిలో తమ పార్టీకి చెందిన మాజీ కౌన్సిలర్‌బాబుపై దాడి జరిగిన నేపథ్యంలో అతన్ని అనంతపురానికి తరలించగా కేతిరెడ్డి పెద్దారెడ్డి అతన్ని పరామర్శించి తిరిగి తాడిపత్రికి బయలు దేరారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పోలీసు బందోబస్తుకు తగిన సొమ్ము చెల్లించనందున పెద్దారెడ్డి రాకను అడ్డుకుంటామంటూ మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి తన అనుచరులను వెంటపెట్టుకొని సబ్ రిజిస్ట్రాటర్ కార్యాలయం వద్దకు చేరుకోవడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. వెంటనే అరటివేముల కొండాపురానికి చేరుకున్న సీఐ శివగంగాధర్‌రెడ్డి,రామసుబ్బయ్య ఎస్సైలు ధరణిబాబు, నాగేంద్రప్రసాద్‌లు మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిని అక్కడే అడ్డుకున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పెద్దారెడ్డిని తాడిపత్రిలో ప్రవేశించడానికి రక్షణ కల్పించామని, ప్రస్తుతం ఆయన తాడిపత్రి వదిలి వెళ్లి తిరిగి వస్తున్నందున మరోసారి పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాల్సి ఉందని, వారి సూచనల మేరకు పెద్దారెడ్డిని తాడిపత్రికి అనుమతించే విషయం పరిశీలిస్తామని సీఐలు తెలిపారు. దీంతో పెద్దారెడ్డిని

తిమ్మంపల్లిలో పెద్దారెడ్డిని గృహనిర్బంధం చేసిన పోలీసులు

ఏ.కొండాపురం నుంచి తిమ్మంపల్లికి పంపించారు. గురువారం సాయంత్రం తాడిపత్రికి వెళతానని పెద్దారెడ్డి ఎస్పీకి సమాచారం పంపినట్లు తెలియడంతో తిమ్మంపల్లి నుంచి ఆయన కదలకుండా యల్లనూరు మండల పోలీసు అధికారులు గృహనిర్బంధం చేశారు. దీంతో తాడిపత్రికి పెద్దారెడ్డి రాక మరోసారి చర్చనీయాంశంగా మారింది.

వైసీపీ నాయకులపై జేసీపీఆర్ ఆగ్రహం

సుప్రీంకోర్టు ఆదేశాలను గౌరవించాలనే పెద్దారెడ్డి రాకను తాము అడ్డుకోలేదని, తన భద్రతకు పోలీసు బందోబస్తుకు అవసరమైన ఖర్చులు భరిస్తానని పెద్దారెడ్డే చెప్పాడని, మరి బందోబస్తు సొమ్ము పెద్దారెడ్డి ఎందుకు చెల్లించలేదని జేసీ ప్రభాకర్‌రెడ్డి వైకాపా జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దారెడ్డి నుంచి సొమ్ము కట్టించుకొని భద్రత కల్పించమని తామే ఎస్పీకి కూడా సూచించామని, మేము న్యాయబద్ధులమై ప్రవర్తిస్తున్నామని, మీడియా డిబేట్‌కు సిద్ధమా అంటూ అనంతకు జేసీ సవాల్ విసిరారు. చట్టాన్ని అతిక్రమించింది మీరా, నీనా అంటూ ప్రశించారు. ఎంపీగా, ఎమ్మెల్యేగా పనిచేసి లా చదివిన నీవు కూడా అలా మాట్లాడితే ఎలా అంటూ జేసీ పేర్కొన్నారు. నేను నా అనుచరులతో ముందరుండి పోరాడటానికి వస్తానని, మీలా వెనకుండి పొడచలేమని ఆయన విమర్శించారు. బందోబస్తుకు తగిన సొమ్ము చెల్లిస్తే పెద్దారెడ్డి తాడిపత్రికి రావడానికి తమకు అభ్యంతరం లేదని జేసీ తెలిపారు.

మోదీ చేతిలో ఎన్నికల సంఘం బందీ అయింది..!

-దొంగ ఓట్లు, ఈవీఎంల ట్యాంపరింగ్ ద్వారా 3వ సారి అధికారంలోకి బీజేపీ
-ఏపీ, ఒడిస్సా మహారాష్ట్ర, హర్యాణాలో ప్రజాతీర్పును చెల్లకుండా చేశారు
-దేశంలో ప్రజాస్వామ్యం పరిరక్షణకై రాహుల్‌గాంధీ ఉద్యమబాట పట్టారు
-బీహార్‌లో 65 లక్షల ఓట్లు తొలగించి దొంగ ఓట్లు చేర్చడం దారుణం
-'ఓట్ల దొంగ-గద్దె దిగు' కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి
-ఉరవకొండలో కాంగ్రెస్ పార్టీ ప్రదర్శన, ప్రజల నుండి సంతకాల సేకరణ

ఓట్ల దొంగ-గద్దె దిగు కార్యక్రమంలో భాగంగా ఉరవకొండలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ప్రదర్శన దృశ్యం

ఉరవకొండ, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

రాజ్యాంగం మనకు ఓటు హక్కును కల్పించి మనల్ని పాలించే వారిని మనమే ఎన్నుకునే స్వేచ్ఛను ఇస్తే ప్రజల ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత కల్గిన కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాని మోదీ చేతిలో బందీ అయిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి అన్నారు. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన 'ఓట్ల దొంగ-గద్దె దిగు' (ఓట్ చోర్-గద్ది చోడ్) కార్యక్రమంలో భాగంగా గురువారం ఉరవకొండ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల నుండి సంతకాల సేకరణ చేపట్టింది. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహం నుండి బ్యానర్లు, ప్లకార్డులు చేతబట్టి ఓట్ల దొంగ-గద్దె దిగు అంటూ నినాదాలు చేస్తూ కవితా హోటల్ కూడలి వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ ఎన్నికల సంఘం కుమ్మక్కై దొంగ ఓట్లు, ఈవీఎంల ట్యాంపరింగ్ ద్వారా 3వ సారి కేంద్రంలో బీజేపీను గెలిపించి ఎన్‌డీఏ కూటమిలోని రాష్ట్రాల్లోనూ ప్రభుత్వాలను ఏర్పాటు చేశారని ఆరోపించారు. ఎన్నికల తరువాత కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల సంఘం, ఎన్నికలు జరిగిన తీరుపై విచారణ జరుపాలని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరుతున్నారన్నారు. అయితే ఎన్నికల సంఘం స్పందించకపోగా ప్రతిపక్ష నాయకుడైన రాహుల్ గాంధీపై కేసు పెడతామని సంతకంతో కూడిన అఫిడవిట్ ఇవ్వాలని బెదిరింపులకు దిగడం ప్రజాస్వామ్యాకే మచ్చని అన్నారు. గతంలో ఆంధ్రప్రదేశ్, ఒడిస్సా, మహార

విగ్రహ నిర్మాణానికి రూ. లక్ష విరాళం

హిందూపురం టౌన్ సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

విరాళామందిస్తున్న దృశ్యం

పట్టణంలోని సూగూరు శ్రీ ఆంజనేయస్వామి ఆలయం మైదానంలో వైసి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రూపు దిద్దుకుంటున్న రాయలసీమలోనే అతిపెద్దశ్రీ అభయాంజనేయ స్వామి ఏకశిల విగ్రహ నిర్మాణం (బేస్మెంట్ నుంచి 45 అడుగుల ఎత్తు) కోసం లక్ష రూపాయల విరాళం అందించిన వాల్మీకి సంఘం మాజీ అధ్యక్షులు ఆదినారాయణప్ప. కొద్దిరోజుల్లో మరొక లక్ష రూపాయలు ఇస్తానని కూడా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ డైరెక్టర్, మున్సిపల్ మాజీ చైర్మన్ అనిల్ కుమార్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు

గూళ్ల మార్కెట్ భవన నిర్మాణానికి రూ. 8 కోట్లు విడుదల

వెల్లడించిన టిడిపి నాయకులు

ప్రసంగిస్తున్న నాయకులు

హిందూపురం సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

నాలుగు దశాబ్దాల క్రితం నిర్మితమైన పట్టణంలోని పట్టుగూళ్ల మార్కెట్ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో దాని స్థానంలో కొత్త బిల్డింగ్ నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రూ. 8 కోట్లు నిధులు విడుదల చేసినట్లు టిడిపి నాయకులు వెల్లడించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంవద్ద గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే రాజకీయ కార్యదర్శి శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ రమేష్, మాజీ చైర్మన్ అనిల్కుమార్, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్ తదితరులు మాట్లాడుతూ ఎమ్మెల్యేబాలకృష్ణ కృషితో కేంద్రం నాలుగు కోట్ల రూపాయలు నిధులు ఇచ్చిందని చెప్పారు. అయితే ఈ నిధులు సరిపడనందున రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా మరో నాలుగుకోట్ల రూపాయలు విడుదల అయ్యేలా కృషి చేయడంతో నిధులు మంజూరు అయ్యాయని చెప్పారు. ఈ నిధుల విడుదలలో ఎవరి ప్రమేయం లేదని కేవలం బాలయ్య కృషి మాత్రమేనని అనిల్ కుమార్ స్పష్టంచేశారు. జాతీయ ఉపాధి పథకానికి పట్టుగుళ్ల పరిశ్రమకు అనుసంధానంచేసి ఆదుకోవాలని ఆనంద్ ప్రత్యేకంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆర్అండ్బి శాఖ ద్వారా త్వరలో భవన నిర్మాణ పనులకు టెండర్లు ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. సమావేశంలో పట్టణ అధ్యక్షులు వెంకటేష్, డైరెక్టర్ పరిమళ, కౌన్సిలర్ రాఘవేంద్ర మొదలగు వారు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలపై అసెంబ్లీ సమావేశాలలో చర్చించాలి

సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి మల్లికార్జున..

రాయదుర్గం సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై గురువారం నుండి జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో క్షుప్తంగా చర్చించి సమస్యలకు పరిష్కారం చూపాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి మల్లికార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా మున్సిపల్ కార్మికులతో కలిసి స్థానిక వినాయక కూడలి నుండి లక్ష్మీ బజార్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 12వ పి.ఆర్.సిని అమలు చేసి పిఆర్సి ప్రకారంగా మున్సిపల్ కార్మికులందరికీ వేతనాలు ఇవ్వాలని, అదేవిధంగా గత వైసీపీ ప్రభుత్వంలో 17 రోజుల సమ్మె పోరాటాల్లో భాగంగా ఒప్పంద జీవోలను అమలు చేయాలని, ఒప్పంద జీవోలతోపాటు సమ్మె కాలపు వేతనాన్ని కూడా కార్మికులకు ఇవ్వాలని, ఇప్పటికే మునిసిపాలిటీలలో అనారోగ్యంతో చనిపోయిన కుటుంబాలకు ససంవత్సరాల తరబడి ఒకరికి కూడా ఉద్యోగం కల్పించడం లేదని తెలిపారు. కార్మిక సంఖ్యను పెంచాలని బకాయి పడ్డ డిఏలను సరెండర్ సెలవులను తక్షణమే ఇవ్వాలని, డిమాండ్ చేశారు. పైసమస్యలను ఈబడ్జెట్ సమావేశాలలో చర్చించి పరిష్కరించకపోతే ఈనెల 23వ తారీఖున చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు హెచ్ నాగరాజు హెచ్ రాము తిప్పేరుద్ర నరసింహులు తిప్పేస్వామి ఆదిలక్ష్మి వన్నూరమ్మ సిద్దలింగ తదితరులు పాల్గొన్నారు.

ఎరాడికేరలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న దృశ్యం

కళ్యాణ్ దుర్గం శాసనసభ్యులు సురేంద్ర బాబు ఆదేశాల మేరకు గురువారం బ్రహ్మసముద్రం మండల అధ్యక్షులు పాల బండ్ల శ్రీరాములు ఎర్రడికేరలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డు పై నూతన విధానం తీసుకొచ్చింది రేషన్ కార్డ్ స్మార్ట్ కార్డ్ గా తయారుచేసి మనకు అందించి ప్రభుత్వం రేషన్ కార్డుదారుల వివరాలు క్యూఆర్ కోడ్ తో కుటుంబ సభ్యుల వివరాలు స్మార్ట్ కార్డ్ తయారుచేసి ప్రజలకు అందించిందని స్మార్ట్ కార్డులో సవరణలు ఉన్న మన మిత్ర యాప్ ద్వారా సరిచేసుకుని వెసులుబాటు కల్పించిందని అన్నారు ఏరా డీకే రా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రం ఆవరణంలో అపరిశుభ్రత

కుందుర్పి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

కుందుర్పి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణం లో అపరిశుభ్రత నెలకొని ఉందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. పలు ఇళ్ల నుంచి వెలువడే మురికి నీరు ఆసుపత్రిలోకి చేరడంతో దోమల వ్యాప్తి ఎక్కువగా ఉందని ఆసుపత్రికి వచ్చే ప్రజలు చెప్తున్నారు. దోమల వ్యాప్తి కారణంగా ఆస్పత్రి చుట్టుపక్కల ఉన్న ప్రజలకు అనారోగ్య సమస్యలతో పాటు ,జ్వరాలు ప్రబులుతున్నట్లు వారు తెలియజేస్తున్నారు. సమస్యను పరిష్కరించాలని పలుమార్లు అధికారులకు తెలియజేసినప్పటికీ ఏమాత్రం పట్టించుకోవడంలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

ఆస్పత్రి ఆవరణంలో మురికి నీరు దృశ్యం

మెట్టు గోవింద్ రెడ్డి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి

విలేకరులతో మాట్లాడుతున్న ఎంపీటీసీ గంగాధర్

రాయదుర్గం సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

రైతుల విషయంలో వైసిపి నాయకుడు మెట్టు గోవింద్ రెడ్డి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని మురడి గ్రామానికి చెందిన ఎంపీటీసీ రైతులు ఎంపీటీసీ గంగాధర హితువు పలికారు గురువారం రాయదుర్గం పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద రైతులు విలేకరులతో మాట్లాడారు .హిరేహాల్ మండలంలోని మురడి గ్రామంలో సుమారు వందమంది రైతులకు సంబంధించిన రస్తా విషయంలో వైఎస్సార్సీపీ నాయకులు రాజకీయం చేయడం తగదని టిడిపి అన్నారు. విలేకరులతో మాట్లాడుతూ వందేళ్ళ నుంచి ఉన్న రస్తా ను వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు అధికార యంత్రాంగాన్ని ఉపయోగించుకుని బంద్ చేయించారని తెలిపారు. ప్రస్తుతం తాము రెవెన్యూ అధికారులకు పిర్యాదు చేయగా బుధవారం తహసీల్దార్, ఎస్ఐ లు వచ్చి దారి చూపారని వివరించారు. అయితే ఈశ్వర్ రెడ్డి అడ్డుకుంటున్నారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే మెట్టుగోవిందరెడ్డి పూర్తి వాస్తవాలు తెలుసుకోకుండా రైతులు రాస్తా అడ్డుకున్న రైతు శివారెడ్డికే వత్తాసు పలుకుతూ వందమంది రైతులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. తమ గ్రామానికి వచ్చి వాస్తవాలు తెలుసుకోవాలని హితవు పలికారు. గ్రామంలో ఎక్కడ విచారించిన వందేళ్లుగా ఆ పొలాలకు అక్కడి నుంచే రాస్తా వెళుతుందని చెప్తారని కావున మెట్టు గోవింద్ రెడ్డి గ్రామానికి వచ్చి వాస్తవాలు తెలుసుకోవాలని హెతువు పలికారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గంగా గంగాధర్ తో పాటు ఆ గ్రామ సర్పంచ్ వైఎస్ఆర్సిపి గంగప్ప రైతులు రైతులు అనంతశయన శివారెడ్డి పాల్గొన్నారు

ఇద్దరిపై కేసు నమోదు

డి.హిరెహాళ్ సెప్టెంబరు 18 ప్రభాతవార్త

బాధితుల ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ గురుప్రసాద్ రెడ్డి తెలిపారు. ఎస్ఐ అందించిన వివరాల మేరకు గురువారం డి.హిరెహాళ్ మండలం మురడి గ్రామానికి చెందిన మంజునాథ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈశ్వర్ రెడ్డి, పరమేశ్వరప్ప లు పొలం కు వెళ్లకుండా అడ్డగించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారని ఎస్సై చెప్పారు. తాము గత వంద సంవత్సరాలుగా ఈ రస్తా మీదుగా తిరిగే వాళ్ళమని ఎప్పటిలాగానే తన భార్యతో కలిసి వెళ్తుండగా వారు అడ్డగించి ఈ రాస్తాలో మీరు వెళ్లేందుకు మీకు హక్కు లేదని నానా దుర్భాషలడడం జరిగిందని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు.

ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డిప్యూటీ కమిషనర్

స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతున్న ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య

కంబదూరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

కంబదూరు మండల కేంద్రంలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను గురువారం ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను పరిశీలించి, పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను స్థానిక ఎక్సైజ్ స్టేషన్ సిబ్బందిని అడిగి తెలుసుకు న్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరితగతిన విచారణ పూర్తి చేసి ఛార్జ్ షీట్ వేయాలని ఆదేశించారు. పలు కేసుల్లో పట్టుబడిన వాహనాలను వేలం వేయాలని సూచించారు. ప్రధానంగా నాటు సారా కర్ణాటక మద్యం విక్రయం, రవాణాచేసే వారిపై నిఘాఉంచి దాడులుచేయాలన్నారు. ఎప్పటిక ప్పుడు మద్యందుకాణాలను తనిఖీచేయాలని స్టేషన్సిబ్బందికి తెలియజేశారు. ఆయన వెంట ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీరామ్, కంబదూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సీఐ సునీల్ కుమార్ ,స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

1,050 ఎలక్ట్రిక్ బస్సులతోపాటు మరో 1,500 కొత్త బస్సులు

మీడియాతో మాట్లాడుతున్న ఆర్టీసీ ఎండీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు

మొదటి పేజీ తరువాయి...

ప్రయాణికుల సంఖ్య నూటికి 40 శాతంగా ఉండగా పురుషుల సంఖ్య 60శాతం ఉందని పథకం అమలులోకి వచ్చిన తరువాత మహిళా ప్రయాణికుల సంఖ్య 65శాతం, పురుష ప్రయాణీకుల సంఖ్య 35కు చేరిందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఆక్యూపెన్సీ రేషియో (ఓఆర్) 69శాతం నుంచి 80 శాతానికి పెరిగిందన్నారు. ఉచిత బస్సుల్లో ఓఆర్ 76 శాతంగా ఉందన్నారు. రాష్ట్రంలోని 129 ఆర్టీసీ డిపోల్లో 60 డిపోల్లో ఓఆర్ 100శాతం దాటిపోయిందన్నారు. సెప్టెంబర్ 6న తూర్పు గోదావరి జిల్లా రావులపాలెం డిపోలో ఓఆర్ 130 శాతం నమోదైందని వివరించారు. రాష్ట్రంలోని మహిళలు అవసరం మేరకే ప్రయాణం చేస్తున్నారన్న ఎండీ ఇతర రాష్ట్రాల కంటే రాష్ట్రంలో ఉచిత ప్రయాణ సౌకర్యం సజావుగా సాగుతోందన్నారు. కండక్టర్లు, డ్రైవర్లు ప్రయాణీకుల పట్ల సహనంతో ఉండాలని సూచించామన్నారు. స్త్రీశక్తి పథకం సమర్థవంతంగా అమలు చేస్తూనే బస్ స్టేషన్లలో సౌకర్యాల మెరుగుపై దృష్టి కేంద్రీకరించామన్నారు. ప్రయాణీకులు బస్సుల కోసం వేచి ఉండటానికి త్రీ సీట్ బల్లలు సరఫరా చేశామని తాగునీరు, టాయిలెట్ల సౌకర్యాలను మరింత పటిష్టంగా నిర్వహించడానికి కాంట్రాక్టులు ఇవ్వనున్నామన్నారు. ఇంటర్ స్టేట్ ఎక్స్ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఎక్కువగా రాయలసీమ, క్రిష్ణా, ఉత్తరాంధ్ర జిల్లాల నుండి వినతులు వస్తున్నాయని ఈ విషయమై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి మండలి త్వరలోనే ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని ఎండీ సి.హెచ్.ద్వారకా తిరుమల రావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం శ్రీలక్ష్మి, డీఎం హంపన్న, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్ స్టేషన్వద్ద ప్రైవేటు వాహనాలను నిలువరించండి:

ఉరవకొండ ఆర్టీసీ బస్ స్టేషన్వద్ద ప్రైవేటు వాహనాలను నిలిపి కొందరు ప్రయాణీకులను ఎక్కించుకొంటున్నారని దీని కారణంగా ఆర్టీసీకు నష్టం రావడమే కాకుండా తాము జీవనోపాధిను కోల్పోవాల్సి వస్తోందని తగిన చర్యలు తీసుకోవాలని పట్టణానికి చెందిన పలువురు ప్రైవేటు క్యాబ్ల డ్రైవర్లు, యజమానులు ఆర్టీసీ ఎండీ సి.హెచ్.ద్వారకా తిరుమల రావుకు విన్నవించారు.

ఎండీ సి.హెచ్.ద్వారకా తిరుమల రావుకు సమస్యలు తెలుపుతున్న ప్రైవేటు క్యాబ్ డ్రైవర్లు

ఘనంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

పల్లె పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న తెదేపా నాయకులు దృశ్యం.

కొత్తచెరువు సెప్టెంబర్ 18 ప్రభాతవార్త.

మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి 72వ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని కొత్తచెరువు స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహం వద్ద తెదేపా నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేయోభిలాషులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఏర్పాటుచేసిన భారీ కేక్ కట్ చేసి ఆయనకి తినిపించారు అనంతరం ఆయన పలువురు తెదేపా నాయకులు కార్యకర్తలకు కేక్ తినిపించారు ముందుగా మాజీ మంత్రి రఘునాథ్ రెడ్డికి డప్పు వాయిద్యాలతో పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పల్లె రఘునాథ్ రెడ్డి నియోజకవర్గంలో ఎంతోమంది నీరు పేదల పాలిట ఆశాజ్యోతి నిలిచారు , నియోజకవర్గంలో మారుమూల గ్రామాల్లో ఉన్న ప్రాంతాలకు కూడా పర్యటించి ప్రజల కష్టాలను తెలుసుకొని వారికి అండగా నిలవడంతో పాటు పేద ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న గొప్ప రాజకీయ విద్యావేత్త, విద్యావేత్త పేదల పాలిటీ దేవుడిగా ఆయనని కొనియాడారు ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు సామకోటి ఆదినారాయణ కన్వీనర్లు రామకృష్ణ, శ్రీనివాసులు, కిరణ్ మురళి సాయి, వెంకటేష్ డ్రైవర్ కేశప్ప మాధవి, భాగ్య మ్మ, రాధమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు

మహిళల సంపూర్ణ ఆరోగ్యమే స్వస్థ్నారిస్వశక్తి పరివార్ అభియాన్

వైద్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

బెలుగుప్ప, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళలు సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికతో ముందుకెళ్తున్నారని ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు. గురువారం రోజు వైద్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య అధికారులు, ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ.. ఈ నెల

8వ రాష్ట్ర శిశుపోషణ మాసోత్సవ పోస్టర్ల విడుదల

17 నుంచి అక్టోబర్ 2వ తేది వరకు మహిళలకు, కిషోర బాలికలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తామని, జిల్లా వైద్యాధికారి డింపుల్ పేర్కొన్నారు. గర్భవతులకు, వృద్ధులకు కిషోర బాలికలకు స్కానింగ్ పరీక్షలు నిర్వహించి వారికి మందులను పంపిణీ చేశారు. బిపి, షుగర్, మధుమేహం, రక్తపోటు, క్షయ వ్యాధి, కుష్టు వ్యాధి, రొమ్ముక్యాన్సర్, నోటి క్యాన్సర్ లాంటి పరీక్షలు సైతం నిర్వహించి ప్రభుత్వ కేంద్రంలో కాకపోతే మెరుగైన చికిత్స కోసం పట్టణంలోని పెద్దాసుపత్రికి తరలిస్తామన్నారు. అందులో భాగంగా 8వ రాష్ట్ర శిశుపోషణ మాసోత్సవాల్లో మాట్లాడుతూ.. శిశువు పుట్టిన వెంటనే మురిపాలను బిడ్డకు ఇవ్వాలని, ఆరు నెలల వరకు తల్లిపాలను తాగించాలని, పిల్లలని శుభ్రం చేసి ఘనమైన ఆహార పదార్థాలు అందించాలని, గర్భవతులకు, బాలింతలకు కూడా బాలామృతం, గుడ్లు, కూరగాయాలు, పాలను అధికంగా వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం ఉప్పు, చెక్కెర, నూనె, జంక్ ఫుడ్ లాంటివి పిల్లలకు ఇవ్వకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెద్దన్న, కంచు రాముడు, డా.ప్రియాంక, డా.కార్తిక్కుమార్రెడ్డి, సూపర్వైజర్ వెంకటరమణ, సిహెచ్ఓ పద్మావతి, స్టాప్ నర్సు భువనేశ్వరి, సిడిపిఓ సూపర్వైజర్ రమాదేవి, అంగన్వాడీ వర్కర్లు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

సమయానికి ఆఫీసు లో అధికారులు లేక...పనులు కాక! ప్రజలకు తప్పవా.....ఈ తిప్పలు

గుమ్మఘట్ట సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

తహశీల్దార్ కార్యాలయం ఎదుట తమ సమస్యల్ని వివరిస్తున్న బాధితులు

సమయానికి అధికారులు రాక ప్రజలకు పనులు కాక తప్పవా తిప్పలు అన్నట్లుగా గుమ్మఘట్ట మండల ప్రజలకు నెలల తరబడి పనులు కాకుండా ఆఫీసుల చుట్టూ అధికారుల చుట్టూ తిరిగే పరిస్థితి నెలకొంది గురువారం మండల పరిధిలోని 75 వీరాపురం గ్రామానికి సంబంధించిన పొలం సమస్య పరిష్కారం కొరకు వచ్చిన వారే కాకుండా వివిధ రకాలుగా అర్జీదారులు రైతులు ప్రజలు గంటలు తరబడి వేచి ఉండే పరిస్థితి ఏర్పడింది సమస్య పరిష్కారం కొరకు ఒకరి మీద ఒకరు చెప్పుకుంటూ కాలయాపన చేయడం సరి కాదని డిప్యూటీ తహశీల్దార్ ఆర్ ఐ మీద ఆర్ ఐ వీఆర్వో మీద ఇలా చెప్పుకుంటూ నెలల తరబడి పనులు పూర్తి చేయకుండా కార్యాలయం చుట్టూ తిప్పుకుంటూ ఉన్నారని పరిష్కారం లభించలేదని బాధితులు ఆవేదన వ్యక్తంచేశారు సమస్యలు పరిష్కారం కోసం వచ్చే బాధితులు పైన ఆర్ ఐ రామాంజనేయులు కోపగించుకోవడం సరి కాదన్నారు గురువారం కీలకమైన శాఖ తహసిల్దార్ కార్యాలయంలోని అధికారులు సమయానికి రాక 11 గంటలైనా అధికారులు రాకపోవడంతో ప్రజలకు అసౌకర్యంగా కలిగిందని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు కూటమి ప్రభుత్వం ఏర్పడినది మొదలుకొని ప్రజలకు వేగంగా ప్రజాసేవలు సంక్షేమ పథకాలు అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాలని కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోంది ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా వారి సమస్యలు పరిష్కరించుటకు ప్రభుత్వం చేపట్టినది అయితే అధికారులు మాత్రం అంతంత మాత్రమే పని చేస్తున్నారని సంగతి ప్రజలు విమర్శిస్తున్నారు.

11 గంటలైనా ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

దుర్గా మల్లేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు ఆహ్వానం

మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి ఆహ్వాన పత్రిక అందించిన ఈవో, అర్చకులు

ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు వేద ఆశీర్వచనం పలుకుతున్న అర్చకులు

ఉరవకొండ, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో గురువారం రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను విజయవాడ దుర్గా మల్లేశ్వర స్వామివారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి, అర్చకులు మర్యాదపూర్వకంగా కలిశారు. దసరా పండుగ సందర్భంగా దుర్గా మల్లేశ్వర స్వామివారి దేవస్థానంలో ఈ నెల

మంత్రి పయ్యావుల కేశవ్ కు దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఈవో, అర్చకులు

22వ తేదీ నుండి ప్రారంభమయ్యే విశ్వావసు నామ సంవత్సర దసరా మహోత్సవములు 2025కు హాజరుకావాలని ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా అర్చకులు మంత్రి పయ్యావుల కేశవ్ ను సత్కరించి వేద ఆశీర్వాదం అందించారు.

విజయవంతంగా నూతన బార్ల మద్యం పాలసీ లాటరీ ప్రక్రియ

జిల్లా కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్

లాటరీ ప్రక్రియ నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ ఎ .శ్యాంప్రసాద్, అధికారులు దృశ్యం

పుట్టపర్తి(కలెక్టరేట్), సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో నూతన బార్ల మద్యం పాలసీ 20252028 లాటరీ ప్రక్రియ విధానం విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు.గురువారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో... కలెక్టర్ సమక్షంలో నూతన బార్ల పాలసీ 20252028 లాటరీ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మొత్తం రీ నోటిఫై చేయబడిన 05 మద్యం బార్లలో మూడు బార్లకు మాత్రమే అభ్యర్థులు దరఖాస్తు చేసుకొనడం జరిగిందన్నారు. దరఖాస్తుదారుల సమక్షంలో లాటరీ ద్వారా 03 బార్లను దరఖాస్తుదారులకి కేటాయింపు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియ కట్టుదిట్టమైన ఏర్పాట్లు తో పకడ్బందీగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ గోవింద నాయక్, అసిస్టెంట్ ఎక్సైజ్ ఆఫీసర్ బి. నరసింహులు, ఎక్సైజ్ స్టేషన్ హౌస్ ఆఫీసర్స్ వారి సిబ్బంది, డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్, వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ అనుబంధ శాఖల స్థూల ఆదాయం పెరిగేలా ప్రణాళికలు రచించాలి

జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్

పుట్టపర్తి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

జిల్లాలో ప్రైమరీ సెక్టార్ రంగంలో వ్యవసాయ అనుబంధ శాఖల స్థూల ఆదాయం 15శాతం ఆపైన వచ్చేలా ప్రణాళికలు రచించాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ హాలులో ప్రైమరీ సెక్టార్ లో భాగంగా వ్యవసాయం ఉద్యానవనం, పట్టు పరిశ్రమ, సూక్ష్మ నీటిపారుదల, పశుసంవర్ధకం ఫిషరీస్, మార్కెటింగ్, సహకార రంగం, ఎల్డిఎం తదితర శాఖల జిల్లా అధికారులు, డివిజన్ స్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రధానంగా ఆయా శాఖల ద్వారా జిల్లాలో స్థూల ఆదాయాన్ని 15శాతం ఆ పైన వచ్చేలా ప్రణాళికలు రచించి అమలు చేయాలన్నారు. ఉద్యానవన శాఖ ద్వారా వివిధ పంటల విస్తీర్ణాన్ని పెంచేందుకు కృషి చేయాలన్నారు. సూక్ష్మ నీటిపారుదల ద్వారా లక్ష్యాలను అధిగమించాలన్నారు. వ్యవసాయ అనుబంధ శాఖలలో ఉత్పత్తుల నాణ్యతను పెంచే ప్రణాళికలతో స్థూల ఆదాయం పెంచాలని సూచించారు. వ్యవసాయ శాఖ ద్వారా "చియా" వంటి ప్రత్యామ్నాయ పంటలను ప్రయత్నించి కరువును తట్టుకునే పంటలు పరిచయం చేయాలన్నారు. జిల్లాలో విస్తృతంగా నీటి కుంటలు నిర్మించాలని సూచించారు. జిల్లాలో ప్రధాన పంట అయిన టమాటా ధరలు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ధరల స్థిరీకరణ మార్గాలు, అందుకు సంబంధించిన ప్రణాళికలతో కార్యాచరణ అమలు చేయాలన్నారు. మార్కెటింగ్ శాఖ అధికార

కార్మికుల సమస్యలను అసెంబ్లీలో చర్చించాలి

-'మున్సిపల్' కార్మికులు ర్యాలీ నిర్వహించి నిరసన

ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు నాయకుడు గోపాల్

అనంతపురం సెప్టెంబరు18 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యలపై చర్చించి తగు న్యాయం చేయాలని కోరుతూ నగరంలోని మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు ర్యాలీ నిర్వహించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు సిఐటియు నాయకులు మాట్లాడుతూ గురువారం నుంచి ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాల్లో కనీసం కూటమి ప్రభుత్వమైన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గత వైసిపి ప్రభుత్వం 12 పిఆర్‌సిలు అమలు చేయకుండా కాలయాపన చేసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, రాష్ట్ర కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్‌సిక్స్ పథకాల్లో ఒకటి కూడా కార్మికులు వర్తింపజేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం ఈ అసెంబ్లీ సమావేశాల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి తగు న్యాయం చేయాలని లేకుంటే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించాడు. ఈ ర్యాలీలో ఆ యూనియన్ నాయకులు వెంకటనారాయణ, గోపాల్, నాగరాజు, ఓబుళపతి, లక్ష్మీనరసమ్మ, రాఘవేంద్ర ప్రసాద్,శశింద్ర,బండారుఎర్రిస్వామి, కోనప్ప,నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఐటి కళాశాలపై చర్యలు తీసుకోవాలి

- పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శిజి వీరేంద్రప్రసాద్

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

వీరేంద్రప్రసాద్

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వీరేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ రెండు రోజుల క్రితం ఎస్ఆర్ఐటి కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నటువంటి విద్యార్థిని కళాశాలలోని హాస్టల్లో ఆత్మహత్య చేసుకుని చనిపోవడం జరిగింది. నిన్నటి రోజున ప్రజా హాస్పటల్‌లో మార్చురీ దగ్గర అమ్మాయి తల్లి దండ్రులతో కలిపి కాలేజీ యాజమాన్యాన్ని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రశ్నించడం జరిగింది. సీసీ కెమెరా లేకపోవడం వల్ల ఆ విద్యార్థిని ఎందుకు ఆత్మహత్య చేసుకుందో వాటికి సంబంధించిన నిజాలు వెలికి తియ్యాలని, ఈ ఆత్మహత్యపై ఎన్నో అనుమానాలు ఉన్నాయని స్వయానా తల్లిదండ్రులే అడగడం చాలా బాధాకరం ఎస్ఆర్ఐటి కళాశాలలో గతంలో కూడా ఆత్మహత్య చేసుకుని ఒక విద్యార్థిని చనిపోవడం జరిగింది. అదే కళాశాలలో ఫుడ్ పాయిజన్ జరిగి 30 మందికి పైగా విద్యార్థులు అనారోగ్యం పాలైన విషయాన్ని బయటికి రాకుండా తన అధికారంతో తన కళాశాలపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా చేసుకోవడం జరిగింది. మొన్న జరిగినటువంటి విద్యార్థిని ఆత్మహత్యపై వెంటనే పోలీసుల దర్యాప్తు ముమ్మరం చేసి నిజా నిజాలను నిగ్గు తేల్చాలని ఆత్మహత్యకు గల కారకులను వెంటనే శిక్షించాలని నిర్లక్ష్యం వహించినటువంటి ఎస్ఆర్ఐటి కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు బనాయించాలని, ఆ కళాశాల గుర్తింపును రద్దు చేయాలని పిడిఎస్‌యు విద్యార్థి సంఘం డిమాండ్ చేస్తా ఉంది లేకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని జి.వీరేంద్ర ప్రసాద్ హెచ్చరించారు.

ప్రతి ఒక్కరూ రక్త దానం కోసం ముందుకు రావాలి

రక్తదానం చేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

సేవా దివస్, సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, మై భారత్, ప్రగతి పథం యూత్ అసోసియేషన్, యోభా ఫౌండేషన్, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ, ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ రక్త కేంద్రం నందు మెగా రక్త దాన శిబిరం ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మై భారత్ స్టేట్ కో ఆర్డినేటర్ బిసాతి భరత్, మై భారత్ ప్రోగ్రాం ఇంచార్జి గోవర్ధన్ శ్రీనివాసులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత బిసాటి జీవన్ కుమార్, ఎన్ ఎస్ బి ఎన్ ఎన్.సీ.సి ఆఫీసర్ మురళి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భార్గవి పాల్గొని రక్త దాన శిబిరంను ప్రారంభించారు. ఈ సందర్భంగా బిసాతి భరత్ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి జన్మదినం పురస్కరించుకుని సెప్టెంబర్ 17 వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ మైభారత్ ఆధ్వర్యంలో సేవా దివస్ , సేవా పక్వాడాను నిర్వహించడం జరుగుతుందన్నారు. వివిధ సంస్థల ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ నందు యువత పెద్ద ఎత్తున పాల్గొని రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. దానం చేసిన యువతకు కేంద్ర ప్రభుత్వం చే జారీచేసిన ప్రశంసా పత్రం అలాగే రెడ్ క్రాస్ నుంచి ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి పథం యూత్ అసోసియేషన్ సభ్యులు కార్తీక్, గోపి. మరియు రెడ్ క్రాస్ సిబ్బంది, యువతీ యువకులు పాల్గొన్నారు.

ఐటిఐలో మిగిలిన సీట్ల కోసం దరఖాస్తు గడువు పొడిగింపు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (బాలుర), ఐటిఐలో మిగిలిన సీట్లకు 4వ విడత అడ్మిషన్లకు గడువు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ రాయపరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు సెప్టెంబర్ 27లోపు దరఖాస్తు చేసుకోవాలని, 28న సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయించుకోవాలని అందులో పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌ను కలిసిన ఎంహెచ్‌పిఎస్ నాయకులు

జిల్లా కలెక్టర్ ఆనంద్‌కు పూల బొకేను అందిస్తున్న ఎంహెచ్‌పిఎస్ నాయకులు

శింగనమల, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఓ.ఆనంద్‌ను గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఎంహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు నాగన్న మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎంహెచ్‌పిఎస్ జిల్లా కమిటీ, రాష్ట్ర కమిటీ, రాయలసీమకమిటీ ఆధ్వర్యంలో దళితులపై, మహిళలపై జరుగుతున్న దాడులను నిర్మూలించడానికి పోరాడుతున్నట్లు, వాటి నిర్మూలన కోసం ప్రత్యేక చట్టం తెచ్చి బాధితులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ఆర్డిటి సంస్థకు ఎఫ్‌సిఆర్‌ఏ కేంద్ర ప్రభుత్వం వెంటనే రెన్యూవల్ చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు హెచ్.నాగన్న, ఉపాధ్యక్షులు సాకే మల్లేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజినేయులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు రామతీర్థం, రాయలసీమ జిల్లా అధ్యక్షులు నారాయణస్వామి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మున్నా, అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి చీమల నల్లప్ప, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏసన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, ధర్మవరం నియోజకవర్గ అధ్యక్షులు శంకరయ్య, శింగనమల నియోజకవర్గ ఉపాధ్యక్షులు మనోహర్, జిల్లా సంయుక్త కార్యదర్శి ఎరిస్వామి తదితరులు పాల్గొన్నారు.

సాకే శైలజానాథ్‌ను పరామర్శించిన వైఎస్ఆర్‌సిపి నేతలు

మాజీ మంత్రి సాకే శైలజానాథ్‌ని పరామర్శిస్తున్న వైసిపి నేతలు

శింగనమల, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

నియోజకవర్గ సమన్వయ కర్త మాజీ మంత్రి డా.సాకే శైలజానాథ్ వైరల్ ఫీవర్‌తో హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. విషయం తెలిసిన మండల పరిధిలోని నాగలగుడ్డం గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సిపి నాయకులు దాసరి వెంకటరమణ, మాజీ డీలర్ ఆదినారాయణ, శివపురం రమణ, గురువారం హైదరాబాద్‌కు వెళ్లి ఆసుపత్రిలో ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో చర్చించారు. శైలజానాథ్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని బుధవారం డిశ్చార్ అవుతారని వారు తెలిపారు. కొన్ని రోజులు విశ్రాంతి తీసుకున్న తర్వాత నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు వారు తెలిపారు.

పామిడిలో కలకలం రేపిన బెస్త సుధాకర్ హత్య

- తల్లితో కలిసి తండ్రిని హత్య చేసిన కుమారుడు

రక్తపు మడుగులో బెస్త సుధార్ మృతదేహం.బెస్త సుధాకర్ (ఫైల్‌ఫోటో).

పామిడి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

జీవితాంతం తోడుంటానని అగ్నిసాక్షిగా వివాహమాడిన బార్య వారిద్దరి అనుబందానికి గుర్తిగా జన్మించిన కుమారుడు వీరిరువురూ కలిసి అతడిని రోకలికర్రతో కర్కషంగా తలపై బాది కాటికి పంపించటం కుటుంబ బాందవ్యాలను మంటగలిపినట్టైందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పట్టణంలోని షాధీఖానా వెనుకనున్న బెస్తవీదిలో జన్మనిచ్చిన తల్లి మీనాక్షిని వేధిస్తున్నాడని ఆవేశంతో రగిలిపోయిన కుమారుడు ప్రకాష్ తన పుట్టుకకు కారణమైన తండ్రి బెస్త సుధాకర్(45)ను హత్య చేయటం బుధవారం అర్ధరాత్రి కలకలం రేపింది. సంఘటనకు సంబందించి పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయిన హతుడు బెస్త సుధాకర్ బార్య మీనాక్షి కుమారుడు ప్రకాష్ అందించిన సమాచారం మేరకు పోలీసులు తెలిపిన వివరాలిలావున్నాయి.. బెస్త సుధాకర్ ఐచర్ డ్రైవర్ కావటంతో మద్యానికి బానిసై తరుచూ మద్యం సేవించి బార్య మీనాక్షిని కొడుతుండటంతో కుమారుడు ప్రకాష్ తండ్రితో గొడవ పడుతుండేవాడన్నారు. దీంతో బెస్త సుధాకర్ అర్ధరాత్రి మద్యం మత్తులో బార్య మీనాక్షితో గొడవపడగా తట్టుకోలేని కుమారుడు ప్రకాష్ ఆవేశంతో రగిలిపోయి అక్కడే ఉన్నటువంటి రోకలికర్రతో తలపై బలంగా బాదటం కారణంగా తీవ్ర రక్తగాయమై ఆయన అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. తన తండ్రి బెస్త సుధాకర్‌ను తామే హతమార్చామని తల్లి కుమారుడు పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన సిఐ యుగంధర్ బెస్త సుధాకర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించి హతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని వివచారణ చేస్తున్నారు. బెస్త సుధాకర్‌ను అతని బార్య కుమారుడు కలిసి హత్య చేశారన్న సమాచారంతో అక్కడకు చేరుకుని రక్తపు మడుగులో పడున్న మృతదేహాన్ని వీక్షించిన ప్రజలు ఇద్దరే కలిసి ఇంతటి ఘాతుకానికి పాల్పడ్డారా.. లేక ఇంకెవరిదైనా ప్రమేయం ఉన్నదా అంటూ గుసగుసలాడుకోవటం గమనార్హం.

ఆఫీస్ సబార్డినేటర్ ప్రసాద్ మృతి బాధాకరం

- జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

ప్రసాద్ మృతదేహానికి నివాళులు అరిప్రస్తున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

జిల్లా పరిషత్ పరిధిలో పని చేస్తున్న ఆఫీస్ సబార్డినేటర్ ప్రసాద్ ఆకస్మిక మరణం బాధాకరమని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ విచారం వ్యక్తం చేశారు. పంచాయితీ రాజ్ ఇంజినీరింగ్ విభాగంలోని సబ్ డివిజన్-1లో ఆఫీస్ సబార్డినేటర్‌గా పని చేస్తున్న ప్రసాద్ గురువారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ వారి నివాసానికి వెళ్లి ప్రసాద్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబీకులను పరామర్శించి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. సుదీర్ఘ కాలంగా జిల్లా పరిషత్‌లో ఆఫీస్ సబార్డినేటర్‌గా ప్రసాద్ చేసినసేవలు మరువలేనివని కొనియాడారు. సొమ్ముడిగా ప్రసాద్ గుర్తింపు పొందారన్నారు. అదే విధంగా డిఈఈ లక్ష్మినారాయణ సైతం ప్రసాద్ కుటుంబీకులను పరామర్శించారు. ప్రభుత్వ పరంగా అంత్యక్రియలకు సాయాన్ని అందించారు. పలువురు ఉద్యోగులు, సిబ్బంది సైతం ప్రసాద్ మృతదేహానికి నివాళులు అర్పించారు.

పార్టీ అభివృద్ధికి విస్తృతంగా కృషిచేయాలి

సమావేశంలో మాట్లడుతున్న రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణరెడ్డి

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు విస్తృతంగా కృషిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైయస్సార్‌సీపీ పార్లమెంటు రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణరెడ్డి అన్నారు.గురువారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని శింగనమల నియోజకవర్గం వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి అధ్యక్షతన నూతనంగా ఎన్నికైయినా వైయస్సార్ సిపి అనుబంధ సంఘాల అధ్యక్షులు,నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగ సత్యనారాయణరెడ్డి మాట్లడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజాసంక్షేమాన్ని గాలికి వదిలేసిందన్నారు.కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పనిచేయాలన్నారు. రాష్ట్రంలో రైతులు,మహిళలు,ఎస్సీ,ఎస్టీ,బీసీ బడుగు బలహీన వర్గాల ప్రజలను గాలికి వదిలేసిందన్నారు.వైఎస్ఆర్సిపీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంతో గ్రామీణ ప్రాంతలలో పార్టీ బలోపేతానికి కృషిచేయాలన్నారు. ప్రజా సమస్యల పై ఎప్పటికప్పుడు కూటమి ప్రభుత్వంను నిలదీస్తూ ఉండాలన్నారు. పార్టీకోసం పనిచేసే కార్యకర్తకు ఎప్పుడు గుర్తింపు ఉంటుందన్నారు.వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకొనే బాధ్యత మనందరి పై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు జడ్పిటీసీ నీలం భాస్కర్, రైతు సంఘం అధనయక్షులు జయరామిరెడ్డి, బిసీ సెల్ మండల అధ్యక్షులు చెరుకూరి ఆదినారాయణ, ఎస్సీసెల్ జిల్లా ప్రదాన కార్యదర్శి వరికూటి కాటమయ్య,ఎస్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు లక్ష్మినారాయణ, చికెన్ నారాయణస్వామి,చెదుళ్ళ సర్పంచు శ్రీనివాసురెడ్డితో పాటు వైసీపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జూనియర్ ఎన్టీఆర్ అసోసియేషన్ నియోజకవర్గ ఇన్చార్జిగా సాయి ప్రసాద్

జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు

నార్పల సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

మండల కేంద్రంలో నార్పల క్రాసింగ్ నందు కాఫీ టైం కేఫ్ లో జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు గురువారం సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి రా జూనియర్ ఎన్టీఆర్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సాయి రూఫ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ ఎన్టీఆర్ వెల్ఫేర్ అసోసియేషన్ సేవా కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా విస్తరణ చేయాలన్నారు. సింగనమల నియోజకవర్గం ఇన్చార్జిగా నార్ప లకు చెందిన సాయి ప్రసాద్ ను నియమిస్తున్నట్టు తెలిపారు. సాయి ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నియోజకవర్గ జూనియర్ ఎన్టీఆర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఇన్చార్జిగా నియామకం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.నియోజకవర్గ వ్యాప్తంగా పేద ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో పాళ్యం మాజీ సర్పంచ్ మృతి

- మృతుని కుటుంబానికి అండగా ఉంటాం
- టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్

పామిడి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

మాజీ సర్పంచ్ ఓబులేసు మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న గుమ్మనూరు ఈశ్వర్

మండల పరిదిలోని పాళ్యం మాజీ సర్పంచ్ ఓబులేసు (65) గురువారం మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో నతమతమవుతున్న మాజీ సర్పంచ్ ఓబులేసు అనంతపురంలోని శ్రీనివాస హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు ఈశ్వర్ తనయుడు పామిడి టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ గ్రామానికి చేరుకుని ఓబులేసు మృతదేహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన గుమ్మనూరు ఈశ్వర్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఓబులేసు మృతి బాధకరం అంటూ ఆందోళన చెందవద్దని ధైర్యంగా ఉండాలని సూచిస్తూ తెలుగుదేశంపార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇదిలావుండగా బహుజన్‌సమాజ్‌పార్టీ (బిఎస్పీ) జిల్లా ఉపాధ్యక్షులు ఉరవకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెంకటయ్య, టిడిపి నాయకులు కత్రిమల ప్రభాకర్‌చౌదరీ, రాజేష్‌నాయక్, వడ్డే ఆనంద్, పల్లె శ్రీనివాసులు, రమేష్‌నాయక్, బోయ శేఖర్, ఆధినారాయణ, ఓబుళాపురం వెంకటేష్, కుళ్ళాయప్ప తదితరులు మాజీ సర్పంచ్ ఓబులేసు మృతదేహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఏపీ పంచాయతీ కార్యదర్శుల సమైఖ్య సంఘ నాయకులు

కలెక్టర్ ఆనంద్‌కు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న కార్యదర్శులు

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా నూతన కలెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన ఓ.ఆనంద్ ని అయన కార్యాలయంలో గురువారం ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య నాయకులుమర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసిశుభాకాంక్షలుతెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాయి అరుణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు కమలాకర్, ప్రణీత్ కుమార్,వెంకటపతి రాజు,రామ్ సతీష్ పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్ :18 ఏటీపీ రూరల్ 01: నారా శివారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి.

నారా శివారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

కలెక్టర్ ఆనంద్ కు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న కార్యదర్శులు.

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:

అనంతపురంరూరల్ మండలం ఇటుకులపల్లి గ్రామానికి చెందినచియ్యేడు సొసైటీ బ్యాంకు వైస్ ప్రెసిడెంట్ నారా శివారెడ్డిఇటీవలేఅనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకొనికుటుంబ సభ్యులను పరామర్శించిన రాప్తాడు మాజీ ఎమ్మెల్యేనియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆధైర్య పడకండి అన్ని విధాలుగా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన భరోసాఇచ్చారు.ఆదేగ్రామానికి చెందిన వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బెల్దారి రామంజిగుండెకుసంబంధించిన శస్త్ర చికిత్స చేయించుకొని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.విషయం తెలుసుకున్న రాప్తాడు మాజీ ఎమ్మెల్యే,నియోజకవర్గం సమన్వయ కర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిరామంజినివాసానికి వెళ్లి పరామర్శించి ధైర్యంగా ఉండాలని అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, ఆకుతోటపల్లి ఎంపీటీసీ సునీల్ దత్త రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు చిరంజీవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాచానపల్లి రైతులకు యూరియా పంపిణీ

రైతులకు యూరియా పంపిణీ చేస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్,సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం రాచానపల్లి గ్రామము లోని రైతులకు యూరియా పంపిణీ చేశామని టిడిపి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు గురువారం రాచానపల్లి గ్రామంలో ని రైతులకు యూరియా పంపిణీ చేయడం జరిగిందన్నారు. యూరియా అవసరమైన రైతులందరికీ పంపిణీచేశామని ఆయన తెలిపారు.రైతులు సంతోషంగా ఉండాలని ఎన్డీఏకూటమి ప్రభుత్వం యూరియా సరఫరా చేసింది గ్రామంలో రైతులుప్రజలు ఆనందం వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బుల్లెట్ రఫీ, పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పుత్త ఎర్రిస్వామి సచివాలయ సిబ్బంది,రైతు సేవా కేంద్ర సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తరేషన్ కార్డుల పంపిణీ

స్మార్ట్ రేషన్‌కార్డులను పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

ఆత్మకూరు సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్మాకంగా తీసుకున్న స్మార్ట్ రేషన్‌కార్డులను గురువారం ఆత్మకూరు మండల పరిధిలోని పి.యాలేరు గ్రామంలో విఆర్ఓ జయప్ప,టిడిపి నాయకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ స్మార్ట్ రేషన్‌కార్డుల ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ తీసుకోవచ్చుని, గతంలో మాదిరిగా రేషన్‌కార్డులపై ఏ ఒక్క నాయకుడి ఫోటోలు లేకుండా పంపిణీ చేయడం హర్షనీయమన్నారు. నిత్యవసర సరుకుల పంపిణీలో అక్రమాలకు చెక్ పెట్టేందుకే ప్రభుత్వం స్మార్ట్‌కార్డుల ప్రవేశపెట్టిందన్నారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విఆర్ఓ జయప్ప,టిడిపి నాయకులు లోకనాథ్‌రెడ్డి,కాలయ్య,డీలర్ నారాయణరెడ్డి,లబ్ధిదారులు మల్లన్న,మల్లిఖార్జున,తదితరులు పాల్గొన్నారు.

జక్కంపూడి రాజాను కలిసిన నీరుగంటి నారాయణరెడ్డి

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి ఇంటికి విచ్చేసిన యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజాని శ్రీ సత్యసాయి జిల్లా కార్యదర్శి నీరుగంటి నారాయణరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసారు.

జక్కంపూడి రాజాని కలిసిన నీరుగంటి నారాయణరెడ్డి →

డీఎస్సీ అభ్యర్థుల విజయవాడ ప్రయాణం వాయిదా

- అకస్మాత్తుగా వాయిదా వేయడం పై అభ్యర్థుల ఆవేదన - వర్షం రావడంతోనే వాయిదా
- త్వరలోనే తదుపరి తేదీని ప్రకటిస్తాం - జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు

విజయవాడ ప్రయాణంకు సిద్దంగా ఉన్న అభ్యర్థులు, బస్సులు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

ఈనెల 19వ తేదీ విజయవాడలో నియామక ఉత్తర్వులు అందుకోవడానికి మెగా డీఎస్సీ అభ్యర్థులు గురువారం ఉదయం ప్రత్యేక బస్సుల్లో బయలుదేరి వెళ్లడానికి సిద్ధం అయ్యారు. కానీ వర్షం వస్తుందనే కారణంతో విజయవాడ ప్రయాణం ను విద్యాశాఖ అకస్మాత్తుగా వాయిదా వేయడంతో అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు. మెగా డీఎస్సీ ఎంపికైన అభ్యర్థులకు ఈనెల 19వ తేదీ విజయవాడలో రాష్ట్ర ముఖ్యమ

వివిధ శాఖల పనితీరుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఓ, ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న అధికారులు తమ పనితీరును మెరుగుపరచుకొని సత్ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ సూచించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖలకు చెందిన అధికారులతో ఆయా శాఖల పనితీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా తొలుత పరిశ్రమల శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు సహకరించాలని పరిశ్రమల ఏర్పాటుకు వచ్చే పారిశ్రామిక వేత్తలకు అన్ని రకాలుగా అధికారులు ప్రోత్సహించాలని ఆదేశించారు. ముఖ్యంగా పరిశ్రమల స్థాపనకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పన భారీ పరిశ్రమలు కొరకు స్థల సేకరణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఏపీఐఐసీ అధికారులతో సమీక్షిస్తూ ప్రభుత్వ భూములను గుర్తించి ఎం ఎస్ ఎం ఈ ల స్థాపన కోసం భూసేకరణ పనులు పూర్తి చేయాలని ఇప్పటికే శంకుస్థాపన జరిగిన పార్కులలో పెండింగ్ లో ఉన్న మౌలిక వసతుల కల్పన పనులను త్వరత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులతో సమీక్షిస్తూ నేషనల్ క్లీన్ ఎయిర్ కార్యక్రమం అమలుగురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గనులు భూగర్భ జల శాఖ మరియు జిల్లా ఖనిజ నిధుల వినియోగంపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. అలాగే ఇసుక లభ్యతపై సమీక్షించారు. ఈ సందర్భంగా కొత్త గనుల మంజూరు విషయంలో అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో కొత్త ఇసుక రీచ్ ల ఏర్పాటుకు సంబంధించి అవసరమైన క్లియరెన్సును వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పర్యావరణ శాఖ ద్వారా త్వరితగతిన ఎన్ఓసీలను పొందాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కార్మిక శాఖ, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, అగ్నిమాపకం మరియు విపత్తు , డ్వామా ,డి ఆర్ డి ఏ , మెప్మా ,మున్సిపల్, పిజిఆర్ఎస్ విభాగం తదితర శాఖల అధికారులతో వేరువేరుగా జిల్లా కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా జనరల్ మేనేజర్ శ్రీనివాస్ యాదవ్, జిల్లా గనుల శాఖ అధికారి ఆదినారాయణ, పొల్యూషన్ బోర్డ్ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా అగ్నిమాపక విపత్తు శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డి ఆర్ డి ఏ పి డి శైలజ, డ్వామా పిడి సలీం బాషా, వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేసి జిల్లాను అగ్రస్థానం లో నిలుపుదాం-జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

కొత్తచెరువు సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

నూతన కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ నీ సత్కరిస్తున్న ఏపీ ఉద్యోగుల సంఘం నాయకులు.

మనమంతా సమన్వయంతో పరస్పర సహకారంతో పని చేసి సత్య సాయిజిల్లానీ రాష్ట్రంలోనే అగ్రస్థానం లో నిలుపుదామని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ అన్నారు సత్యసాయి జిల్లా నూతన కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్నీ మర్యాదపూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు వినయ్ మోహన్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భాస్కర్ రెడ్డి మరియు రామాంజనేయులు ఆధ్వర్యంలో, జిల్లా, తాలూకా ల కార్యవర్గ సభ్యులు కలెక్టర్ ని కలసి దుశ్యాలవాలు వేసి పులగుచ్చం తో అందజేశారు. అనంతరం వినతి పత్రం ద్వారా ఉద్యోగుల సమస్యలను విన్నవించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "మనం కలసి పనిచేసి, పరస్పర సహకారంతో జిల్లాను అన్ని రంగాలలో అగ్రస్థానం కి తీసుకెళ్తాం" అని పేర్కొన్నారు. ఇది ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మరియు కలెక్టర్ మధ్య ఉన్న బంధాన్ని మరింత బలపరిచే దిశగా ఒక కీలకమైన అడుగు వేద్దాం , ఇందులో స్థానిక సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు తమ సంకల్పాన్ని తెలిపారు. కలెక్టర్ ఈ ప్రతిపాదనలను స్వీకరించి, పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు లోకేశ్వర రెడ్డి, పుట్టపర్తి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లక్ష్మీ నారాయణ రెడ్డి, రమణ, ధర్మవరం అధ్యక్ష న్కార్యదర్శులు సాయి ప్రకాష్, ఓబులేసు, సూపర్ వైజర్ రజితమ్మ, భాస్కర్ రెడ్డి, వినోద్ మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

పల్లె జన్మదినం పురస్కరించుకొని రక్తదాన శిభిరం

రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

బుక్కపట్నం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి 72వ జన్మదినం ను పురస్కరించుకొని బుక్కపట్నంలోని పలువురు రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి హాజరు కాగా ఆయనకు ప్రజలు , తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పూల వర్షంతో ఘనంగా స్వాగతం పలికారు. తేరు కూడలిలో ఏర్పాటుచేసిన శ్రీకృష్ణదేవరాయ లు విగ్రహానికి పూలమాలలు వేసిన పల్లె, అక్కడ ఏర్పాటుచేసిన 25 కేజీల కేకును కట్ చేసి అభిమానులతో ఆనందం పంచుకున్నారు. అనంతరం విలేకరులు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన పరిశీలించారు. విలేకరులు తమ వృత్తి నైపుణ్యంతో పాటు రక్తదానం చేసి పలువురికి ప్రాణదాతలుగా నిలవడం ఆనందించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా, నిస్వార్థ రాజకీయాలకు నిలువుటద్దంగా పల్లె రఘునాథ్ రెడ్డిని కొనియాడారు. పుట్టపర్తి నియోజకవ ర్గంలో తిరుగులేని నాయకుడిగా కొనసాగుతూ, కష్టాల్లో ఉన్న ప్రజలకు అండదండలు అందిస్తూ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు బుక్కపట్నం మండల పాత్రికేయులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓటు దొంగ గద్దె దిగు కార్యక్రమం

అనంతపురం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త బ్యూరో

నినాదాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఏఐసీసీ పిలుపు మేరకు అనంతపురం కాంగ్రెస్ పార్టీ అర్బన్ ఇంచార్జ్ దాదా గాంధీ ఆధ్వర్యంలో స్థానిక టవర్ క్లాక్ వద్ద వోట్ చొర్ గద్దె దిగు వాట్ చొర్ గద్ది చోడే అనే నినాదంతో బీజేపీ రాజ్యాంగ వ్యతిరేక అధికారం" ఓటు దొంగ గద్దె దిగు"

సంతకాలను సేకరిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

కార్యక్రమానికి మద్దతుగా సంతకాల సేకరణ నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ2019, 2014 ఎలక్షన్లలో ఎలక్షన్ కమిషన్ చేతుల్లో పెట్టుకొని అక్రమ పద్ధతిలో ఈవీఎం ట్యాంపరింగ్ ఈవీఎంల మార్పిడి మాత్రమే కాక స్థానికేతులను తమకు అనుకూలంగా ఉన్న దొంగఓటర్లను దేశవ్యాప్తంగా వారికి అనుకూలమై నటువంటి చోట అనుకూలమైనటువంటి నియోజక వర్గాలో దాదాపు కోటి మందిని దొంగ ఓటర్లను చేర్చి వంద నియోజకవర్గాల్లో ఓట్లను తారుమారు చేసి అధికా రం చేజిక్కించుకున్నట్లు సాక్షాదారాలతో సహా కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ఎల్ఓపి నాయకులు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పార్టీ నిఘా వ్యవస్థ ద్వారా పరిశీలించిన అనంతరం సాక్షాదారాలతో సహా కర్ణాటక, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, అస్సాం, మణిపూర్, ఛత్తీస్గడ్, మధ్యప్రదేశ్, ఢిల్లీ రాష్ట్రాలలో భారీ స్థాయిలో దొంగ ఓట్లను చేర్పించి వారి ద్వారా గెలుపొందినట్లు సమాచారం. ముఖ్యంగా కొన్ని నియోజకవర్గాలలో ఒక్కొక్క ఇంట్లో వందల ఓట్లు ఉన్నట్లు ఆశ్చర్యకరమైనటువంటి విషయం ఏంటంటే స్వతంత్రం వచ్చినప్పటి నుంచి జీరో అడ్రస్ మీద వేల ఓట్లు ఉండడం ఫోటో లేకుండా ఓటర్ ఐడి కార్డులు ముద్రించడం ఫోటో ఉన్న అడ్రస్లు విచిత్రంగా ఉండడం ఒకటే ఓటర్కు ఐదు ఆరు రాష్ట్రాలలో ఓట్లు ఉండడం ఈ విధంగా దేశవ్యాప్తంగా జరగడమే కాకుండా ఉత్తరప్రదేశ్లో స్థానిక ఎన్నికల కోసం జరుగుతున్న ఎఐసి ఓటింగ్ సర్వేలో మొహువ మండలం జయపూర్ గ్రామంలో మొత్తం ఓటర్లు 16,000 ఉంటే కేవలం మూడు చిన్న గదులు ఉన్న ఒక్క ఇంట్లోనే 4271 ఓట్లు ఈసీ చేర్చడం జరిగిందనీ రుజువయింది. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు కాపు గాజుల వాసు, జిల్లా మైనారిటీ అధ్యక్షలు హనిగి శర్మాస్ వలి, నవాబ్ జాకీర్ హుస్సేన్, స్టేట్ మైనార్టీ డిపార్ట్మెంట్ జనరల్ సెక్రెటరీ షేక్ మహమ్మద్ యూసుఫ్, కాంగ్రెస్ నాయకులు షఫీ, మసాలా రవి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మురళి, జిల్లా అధ్యక్షుడు ఓబులేసు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ, మోదీన్ బాషా, నాయకురాలు పోలక్క. ఇంతియాజ్, యాశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఊరు వాడల్లో 43వేల మద్యం బెల్టు షాపులు..!

-కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆరోగ్యం గూర్చి పట్టదా?

-మద్యం తాగి చనిపోయిన వారి కుటుంబాలను ఆదుకోవాలి

-మండలిలో ప్రభుత్వాన్ని నిలదీసిన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

శాసన మండలిలో మాట్లాడుతున్న వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

ఉరవకొండ, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో వాడవాడలా 43వేలకు పైగా మద్యం బెల్టు షాపులు నడుస్తున్నాయని వాటిని ప్రభుత్వం ఎందుకు నియంత్రించడం లేదని ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మెన్ వై.శివరామిరెడ్డి ప్రశ్నించారు. రాష్ట్ర శాసన మండలిలో మద్యం బెల్టు షాపుల విషయమై ఎమ్మెల్సీ ప్రభుత్వాన్ని నిలదీశారు. ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మాట్లాడుతూ నేడు రాష్ట్రంలోని ప్రతి గ్రామంలోనూ 8 నుంచి 15 వరకు మద్యం బెల్టు షాపులు నడుస్తుండగా విపరీతంగా మద్యం తాగి అనేక మంది చనిపోతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం నూతన ఎక్సైజ్ పాలసీను తీసుకొస్తూ గ్రామాల్లో మద్యం బెల్టు షాపులు లేకుండా చేస్తామని చెప్పిందని అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందన్నారు. అనంతపురం జిల్లాలో గ్రామ గ్రామానా మద్యం బెల్టు షాపులు వెలియడంతో తల్లిదండ్రులు వారిస్తున్నా ఇటీవల రాజన్న అనే యువకులు విపరీతంగా మద్యం తాగి మైకంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. సోమందేపల్లిలో భాషా అతిగా మద్యం సేవించి ఇంటికొచ్చి చనిపోయాడన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజల ఆరోగ్యం పట్టడంలేదని ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తోందన్నారు. గతంలో బడి, గుడి పక్కన మద్యం దుకాణాలు ఉండేవి కాదని ఇప్పుడు వాటితోపాటు ఇళ్ల మధ్యలోనే మద్యం దుకాణాలు కొనసాగుతున్నాయన్నారు. కల్తీ మద్యం విక్రయాలు, విపరీతమైన బెల్టు షాపులు పెట్టడం కారణంగా పిల్లలు సైతం మద్యానికి బానిసలవుతున్నారన్నారు. మద్యం తాగి మరణించిన కుటుంబాలకు పరిహారం అందించి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం ఉందన్నారు. బెల్టు షాపులు, అతిగా మద్యం సేవించడంతో జరిగిన మరణాలపై ప్రభుత్వం స్పందించాలని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి కోరారు.

గుత్తి ఆర్టీసి బస్టాండ్‌ను నూతనంగా నిర్మిస్తాం

- స్త్రీ శక్తి పథకం విజయవంతం

- ఆర్టీసి ఎండి ద్వారకా తిరుమలరావు

గుత్తి ఆర్టీసి బస్టాండ్‌ను పరిశీలిస్తున్న ఆర్టీసి ఎండి ద్వారకా తిరుమలరావు

గుత్తి, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

గుత్తి ఆర్టీసి బస్టాండ్‌ను త్వరలో నూతనంగా నిర్మిస్తామని ఆర్టీసి ఎండి ద్వారకా తిరుమలరావు పేర్కొన్నారు. గురువారం గుత్తి ఆర్టీసి బస్టాండ్ డిపోను ఆయన పరిశీలించారు. ఆయనకు డిపో వద్ద డిఎస్పి శ్రీనివాసులు, కడప జోన్ ఈడి చంద్రశేఖర్, ఈడిఈ చెంగలరెడ్డి, డిపిటిఓ శ్రీలక్ష్మీ, స్థానిక డిఎం గంగాధర్‌లు పుష్పగుచ్చాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆర్టీసి బస్టాండ్ పరిసరాలను ఆయన పరిశీలించారు. బస్టాండ్ పైకప్పు శిథిలావస్థకు చేరుకుని పెచ్చులూడి ప్రయాణీకుల మీద పడుతున్నాయని టిడిపి. సిపిఐ నాయకులు ఆయన దృష్టికి తెచ్చారు. బస్టాండ్‌లో ప్రయాణీకులతో సమస్యలపై ఆరా తీశారు. టిడిపి, సిపిఐ నాయకులు వేర్వేగా ఆయనకు వినతిపత్రాలు అందచేశారు ఆర్టీసి బస్టాండ్ డిపోను అభివృద్ధి పరచాలని డిపోను పూర్తిస్థాయిలో పునరుద్ధరించి బస్సుల సంఖ్యను పెంచాలని వారు ఆయనను కోరారు. ఈ సందర్భంగా ఎండి మాట్లాడుతూ గుత్తి ఆర్టీసి బస్టాండ్‌ను అన్ని హంగులతో అభివృద్ధి పరుస్తామన్నారు. బస్ సర్వీసులను పెంచుతామన్నారు. ఆర్టీసి అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. అంతే కాకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా స్త్రీ శక్తి పథకం విజయవంతంగా నడుస్తోందన్నారు. అనంతరం ఆర్టీసి డిపోలో అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించి వారికి సూపర్ సిక్స్ పథకం పట్ల దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎస్ఆర్టీసి చైర్మన్ పూల నాగరాజు, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రతాప్, పట్టణ అధ్యక్షులు ఎంకె చౌదరి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ నాయకులు చికెన్ శ్రీనివాసులు, రమేష్, సిపిఐ మండల కార్యదర్శి రాందాస్, నాయకులు వెంకటరాముడు, వేణు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మంత్రి పల్లె

కలెక్టర్కు పుష్పగుచ్చ అందజేస్తున్న మాజీ మంత్రి పల్లె

పుట్టపర్తి టౌన్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న శ్యాంప్రసాద్ ను పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పుట్టపర్తి కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఉన్న కలెక్టర్ శ్యాం ప్రసాద్ ని మాజీ మంత్రి కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి నీ శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ, శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లా అభివృద్ధికి మీవంతు సహాయ సహకారాలు ఎంతో అవసరం అన్నారు. జిల్లా అభివృద్ధికి ప్రభుత్వపరంగా మరియు కూటమి పార్టీల నుంచి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని మాజీమంత్రి నూతన కలెక్టర్ కు హామీ ఇచ్చారు. మాజీ మంత్రి తోపాటు పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ నాయకులు రామాంజినేయులు, రామారావు, లక్ష్మీపతి, గంగాధర్ నాయుడు, ప్రేమ్ నాథ్ రెడ్డి, సామకోటి ఆదినారాయణ ,కూటమి పార్టీల కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అనంతలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు

- ఉమ్మడి అనంత జిల్లాల నుంచి భారీగా తరలివచ్చి విషెస్ తెలియజేసిన పల్లె అభిమానులు, టీడీపీ, బీజేపీ, జనసేన కార్యకర్తలు - అనంతలో జనసంద్రంగా మారిన పల్లె నివాసం..

మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న పల్లె అభిమానులు, టీడీపీ, బీజేపీ, జనసేన కార్యకర్తల దృశ్యాలు

అనంతపురం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త బ్యూరో

మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు అనంతపురంలోనీ పల్లె నివాసంలో గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. అనంతపురం నగరంలోని వేణుగోపాల్ నగర్ కీ శే .పల్లె ఉమా నివాసంలోను ,ఆలమూరు రోడ్డులోని పల్లె రఘునాథ్ రెడ్డి బంగళా లో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలపడానికి అనంతపురం ,సత్యసాయి ఉమ్మడి జిల్లాల నుంచి పల్లె అభిమానులు ,టీడీపీ కుటుంబ సభ్యులు,బీజేపీ, జనసేన కార్యకర్తలు,మరియు పుట్టపర్తి నియోజవర్గ కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు వందలాది మంది వాహనాల్లో తరలివచ్చి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి కి భారీ ఎత్తున గజమాలలు,పూలమాలతో నింపారు. పుట్టపర్తి నియోజకవర్గం నుంచి వందలాది మంది కార్యకర్తలు , అభిమానులు అనంతకు విచ్చేసి మాజీ మంత్రికి భారీగా పుష్ప గుచ్చాలు అందించి ప్రత్యేకంగా కేక్ కట్ చేసి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఉమ్మడి జిల్లాల నుంచి కూటమి పార్టీల కార్యకర్తలు ,వివిధ ప్రముఖులు,పల్లె అభిమానులు భారీగా తరలిరావడంతో పల్లె నివాసం అత్యంత జనసంద్రంగా మారింది. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదినం సందర్భంగా అక్కడికి విచ్చేసిన వారందరికి అల్పాహారం, తేనీటి విందు ఏర్పాటు చేశారు.

వక్ఫ్ ప్రొటెక్షన్ ఫోరమ్స్ సమావేశాలు నిర్వహించండి.

- రాష్ట్ర ముతవల్లీల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేఎం సైకిల్ షఫీ డిమాండ్

రాష్ట్ర ముతవల్లీల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేఎం సైకిల్ షఫి

అనంతపురం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ వక్ఫ్ ఆస్తులను పరిరక్షించాలని సదుద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా వక్ఫ్ ప్రొటెక్షన్ ఫోరం సమావేశములు అన్ని జిల్లాలలో జరపాలని వక్ఫ్ బోర్డ్ సీఈఓను దేశించినా ప్రతి జిల్లాలోని జిల్లా ఆధికారులు, జిల్లా కలెక్టర్లు, జిల్లా డిఎండబ్ల్యూ అధికారులు వక్ఫ్ ప్రొటెక్షన్ ఫోరం సమావేశములు జరపకుండా తగిన శ్రద్ధ చూపకుండా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని రాష్ట్ర ముతవలీల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేఎం షకీల్ షఫీ ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రతి జిల్లాలోనూ వక్ఫ్ ఆస్తులు పరిరక్షణ సమావేశములు నిర్వహించకుండా జిల్లా కలెక్టర్లు బిజీగా ఉన్నారని తప్పుడు సంకేతాలు ఇస్తున్నారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ల్యాండ్ గ్లాబర్లు,రాజకీయ నాయకుల కబంధ హస్తాలలో ఉన్న వక్ఫ్ స్థలాలను కాపాడడం మరిచిపోయి వారికి వత్తాసు పలుకుతూ వక్ఫ్ పరిరక్షణ సమావేశాలు ఆయా జిల్లాలలో నిర్వర్తించకపోవడం చాలా శోచనీయం అని ఆయన ఆరోపించారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజీజ్, సీఎంవో ఆఫీసు అధికారులు తక్షణమే స్పందించి అన్ని జిల్లాల కలెక్టర్లకు తప్పకుండా వక్ఫ్ ప్రొటెక్షన్ ఫోరం సమావేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తద్వారా జిల్లాలలో, తాలూకాలలో మండలాల లో తగిన కార్యచరణ చేసి వక్ఫ్ స్థలాలు కాపాడాలి అన్న నిర్ణయానికి రావలసిన అవసరం ఎంతైనా ఉందని తప్పకుండా ప్రతి జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం తెలిపిన షెడ్యూల్ ప్రకారం జిల్లా కలెక్టర్లు తూచా తప్పకుండా సమావేశాలు నిర్వర్తించాలని రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ ముతవల్లిల సంఘం తరపున అధ్యక్షులు కేయం షకిల్ షఫీ డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 23 నుంచి డిసెంబర్ 15 వరకు అన్ని జిల్లాల్లోవక్ఫ్ ప్రొడక్షన్ సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఒక షెడ్యూల్ తయారుచేసి అన్ని జిల్లాలకు పంపినట్లు ఆయన వెల్లడించారు. ఆ షెడ్యూల్ ప్రకారం అన్ని జిల్లాల్లో వక్ఫ్ ప్రొటెక్షన్ సమావేశాలు నిర్వహినకు ఆయా జిల్లా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆర్డీటికి ఎఫ్ఆర్సిఏ రెన్యూవల్‌పై స్పందించిన పల్లె సంధూరకు అభినందనలు

-ఈటిఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వై.వెంకట రామయ్య

ఈటిఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వెంకటరామయ్య

అనంతపురం సెప్టెంబరు 18 ప్రభాతవార్త

ఆర్డీటికి ఎఫ్ఆర్సిఏ రెన్యూవల్ చేయాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి అసెంబ్లీలో ప్రస్తావించడం పట్ల ఏకలవ్య ట్రైబ్స్ ఫెడరేషన్ (ఈటిఎఫ్) ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వై.వెంకట రామయ్య గురువారం ఒక ప్రకటనలో అభినందనలు తెలిపాడు. జిల్లాలో ఆర్డీటి పేద, మధ్యతరగతి ప్రజలకు అందిస్తున్న సేవలను వివరిస్తూ, ప్రధానంగా విద్య, వైద్యతో పాటు పేదలకు ఉచితంగా పక్కాగృహాలు నిర్మాణం, అలాగే క్రీడలను ప్రోత్సహించి జాతీయ, అంతర్జాతీయంగా కరువు జిల్లాకు గుర్తింపు తెచ్చిన ఘనత ఆర్డీటి సంస్థకు దక్కుతుందన్న భావనను అసెంబ్లీలో ప్రస్తావించి, కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్ఆర్సిఏను రెన్యూవల్ చేయాలని కోరడం అనంతవాసులకు శుభపరిణామమని అందుకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి కరువు జిల్లా వాసులు తరపున ఈటిఎఫ్ ధన్యవాదాలు తెలియజేస్తున్నదన్నాడు.

నేడు చలో మెడికల్ కాలేజీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వైసిపి

- అనంతను కలిసిన జక్కంపూడి రాజా

అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఇంటిలో సమావేశమైన జక్కంపూడి రాజా, వైసిపి నేతలు

అనంతపురం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త బ్యూరో

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని ఆ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీ చలో మెడికల్ కాలేజి కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాల భవనాన్ని శుక్రవారం జక్కంపూడి రాజాతో పాటు వైసీపీ నేతలు పరిశీలించనున్నారు. ఈ క్రమంలో గురువారం రాత్రి అనంతపురానికి చేరుకున్న జక్కంపూడి రాజా అనంత వెంకటరామిరెడ్డిని ఆయన స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు జక్కంపూడి రాజాకు ఘన స్వాగతం పలికారు. అనంతరం తాజా రాజకీయ పరిస్థితులపై వారు చర్చించారు. జక్కంపూడి రాజా వెంట వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

జక్కంపూడి రాజాకు ఘన స్వాగతం పలుకుతున్న వైసిపి నేతలు